# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 28, ఏప్రిల్ 2023 8 పేజీలు


## కానిస్టేబుల్ తుది రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

### - ఒక చిన్న తప్పు కూడా కాకుండా పరీక్షకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి



2 లో..

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 30న జరిగే కానిస్టేబుల్ తుది రాత పరీక్షకు సంబంధించిన పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్ల, అబ్జర్వర్లు, బయో మెట్రిక్ నిర్వహణ సిబ్బందితో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి సమావేశం నిర్వహించి సూచనలు చేశారు.

## రోడ్డెక్కిన... అన్నదాతలు



- ధాన్యం కొనుగోలులో జాప్యం, తూకానికి సంబంధించిన రసీదులు ఇవ్వకపోవడంపై ఆగ్రహం
- తరుగు పేరుతో తూకంలోని మోసాలను ఆపాలని డిమాండ్
- రైతుల రాస్తారోకోకు మద్దతు పలికిన ప్రతిపక్ష నాయకులు,
- రాకపోకలకు తీవ్ర అంతరాయం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

వరి ధాన్యం కొనుగోలులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ లక్షెట్టిపేట పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై గురువారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించి తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. దీంతో రహదారికి ఇరువైపులా వాహానాలు నిలిచి పోవడంతో ప్రయాణి కులు ఇబ్బందులు పడ్డారు.

వివరాలు 2 లో..

## సమాజ హితం భగీరధుడి యత్నం

2 లో..

మహర్షి సేవలు మరువ లేనివి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

మనం ఏదైనా పనిని తలపెట్టినప్పుడు పూర్తి చేసే వరకు వెనుతిరగకుండా చేసే ప్రయత్నానికి భగీరథుడే ఆదర్శమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై భగీరథుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు

2 లో..

పోలీసు అధికారులకు సలహాలు, సూచనలు చేసిన జిల్లా ఎస్పి సురేష్‌కుమార్



ప్రభాతవార్త, ఉమ్మడి జిల్లా బ్యూరో :

రోడ్డు భద్రత- అవగాహన గురించి వీడియో కాన్ఫరెన్స్‌ను డిజిపి అంజనికుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి ఎస్పి కె.సురేష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కె.సురేష్‌కుమార్ జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రంగ్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఓటర్ల కత్తితో నరికి, సిమెంట్ ఇటుకతో మోది హత్య

2 లో..

- -కూతురుని వేధిస్తున్నాడని మహేష్‌పై పగ పెంచుకున్న కుటుంబం
- -హత్యకు ఉపయోగించిన కత్తి, సెల్‌ఫోన్ స్వాధీనం
- -ఐదుగురు నిందితుల అరెస్టు, వివరాలు వెల్లడించిన జైపూర్ ఏసిపి నరేందర్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఈ నెల 25న ముష్కె మహేష్ అనే యువకుడ్ని అత్యంత దారుణంగా కత్తితో నరికి, తలపై సిమెంట్ ఇటుకతో మోదీ హత్య చేసిన సంఘటనను జైపూర్ పోలీసులు ఛేదించారు.

2 లో..

## మండలంలో కొనసాగుతున్న సీపీఐ ప్రజాపోరు యాత్ర



బెల్లంపల్లి, ప్రభాతవార్త

వేమనపల్లి మండలం బుయ్యారం గ్రామంలో ప్రజా పోరు యాత్ర ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మామిడాల రాజేశం ప్రజాపోరు యాత్రకు నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో 10వ రోజు కొనసాగుతుంది.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు

ప్రభాతవార్త, ఉమ్మడి జిల్లా బ్యూరో :

**మొదటిపేజి తరువాయి :** రోడ్డు భద్రత–అవగాహన గురించి వీడియో కాన్ఫ రెన్స్‌ను డిజిపి అంజనికుమార్ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం ఆసి ఫాబాద్ జిల్లా నుండి ఎస్పి కె.సురేష్‌కుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కె.సురేష్ కుమార్ జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు నివారించ డానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రంగ్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్రీత్ అనలైజర్ టెస్ట్ ప్రతీ రోజు సాయంత్రం మరియు రాత్రి తప్పకుండా




చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పలు సూనచలు చేశారు. రహదారిపై వాహన దారులు ప్రయాణ ిస్తున్నప్పుడు నిబంధనలను, ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ సైన్ బోర్డును గమనిస్తూ పరిమిత వేగంతో వెళ్లాలి. ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ తప్పక ధరించాలి. కార్లలో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్టు ధరించాలి. రహదారి పైకి వెళ్లే సమయంలో ,జాతీయ రహదారి క్రాస్ చేసే సమయంలో మరింత అప్రమత్తంగా వ్యవహ రించాలి.

**మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు.**

ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధిత ధృవపత్రాలు, రిజిస్ట్రేషన్, ఇన్సు రెన్స్, ఒల్యూషన్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలి. నిబంధనలు అతిక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు, అదనపు ఎస్పీ (ఏఆర్) భీమ్‌రావు, ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, టాస్క్‌ఫోర్స్ సిఐ సుధాకర్, డిసిఆర్‌బి సిఐ పవన్ కుమార్, ఎంటిఆర్‌ఐ శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన అన్నదాతలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** రైతులు ఆందోళనకు స్థానిక ప్రతిపక్షాల నాయకులు మద్దతు తెలిపారు. రైతులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వడగళ్ల వానతో రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని, వరి ధాన్యం కొనుగోలు విషయంలో తరుగు పేరుతో తూకంలో మోసాలకు పాల్పడుతూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికార పార్టీ నాయకులు, పక్షం రోజులు అవుతున్న కొనుగోలు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు ప్రారంభించినప్పటికి, రైతుల ధాన్యానికి సంబంధించిన రసీదులు ఇవ్వడం లేదని ఆరోపించారు. అదేవిధంగా తరుగు పేరుతో తూకంలో క్వింటాలుకు ఐదు కిలోలు తరుగుకు పాల్పడుతున్నారని పేర్కొంటున్నారు. రైతలను తోచుకోవడం ఆపాలని, కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలను ఏర్పాటు చేసి, తరుగు లేకుండా ధాన్యన్ని తూకం వేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు స్థానిక ప్రతిపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న సీపీఐ
## ప్రజాపోరు యాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త

వీరితో పాటు ప్రజా పోరు యాత్ర దళసభ్యులు అందే పురుషోత్తం, బొంతల లక్ష్మీ నారాయణ, గుండ చంద్ర మాణిక్యం, బియ్యాల ఉపేందర్, అడెపు రాజమైళి, కొంకుల రాజేషన, దేవరబోయిన చిన్న శంకర్, వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ చేస్తున్న ప్రజా పోరు యాత్రను ప్రజలు ఆదరించాలని కోరారు. దేశంలో బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజేపికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి. కేంద్ర రాష్ట్ర ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి అర్హులైన వారందరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలి పేదలకు డుబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు సాలిగామ సంతోష్, పార్టీ ప్రజాసంఘాల నాయకులు దేవరమోయిన బాపు, శీలం చంద్రయ్య, రత్నం రాజం, బండారి శంకర్, వినోద్, అందే మహేష్, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో నరికి, సిమెంట్ ఇటుకతో
## మోదీ హత్య

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఈ నెల 25న ముష్కె మహేష్ అనే యువకుడ్ని అత్యంత దారుణంగా కత్తితో నరికి, తలపై సిమెంట్ ఇటుకతో మోదీ హత్య చేసిన సంఘటనను జైపూర్ పోలీసులు ఛేదించారు. హత్యకు ఉపయోగించిన కత్తిని, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసి. గురువారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హత్యకు గల కారణాలను జైపూర్ ఏసిపి నరేందర్ వివరించారు. ఏసిపి తెలిపిన వివరాల ప్రకారం ఇందారం గ్రామానికి చెందిన పెద్దపల్లి కనకయ్య పెద్ద కూతురు శృతికి 2019లో అదే గ్రామ పరిధిలోని నజీర్ పల్లెకు చెందిన ముష్కె మహేష్‌తో పరిచయం ఏర్పడింది. వాళ్ళిద్దరు ప్రేమించుకున్నారు. కొంతకాలం ప్రేమాయణం కొనసాగింది. ఆ తర్వాత వారిద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో శృతి మహేష్‌ను నిరాకరించింది. ఈ క్రమంలో శ్రుతికి వేరే వ్యక్తితో పెళ్లి జరిపించారు. దీంతో ప్రేమలో విఫలమైన మహేష్, తనతో కలిసి చనువుగా ఉన్నప్పటి శ్రుతి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ విషయాన్ని శ్రుతి తండ్రి కనకయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా మహేష్‌పై కేసు నమోదు చేశారు. అయితే సోషల్ మీడియాలో వచ్చిన శ్రుతి న్యూడ్ వీడయోలను చూసి అవమానభారంతో శ్రుతి భర్త మృతి చెందాడు. దీంతో మహేష్‌పై శ్రుతి కుటుంబ సభ్యులు పగను పెంచుకున్నారు.

**-కత్తితో నరికి సిమెంట్ ఇటుకతో మోదీ....**



శృతి భర్త ఆత్మహత్య చేసుకోవడంతో కోపంతో రగిలిపోయిన శృతి కుటుంబ సభ్యులు మహేష్‌ను అంతం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 25న బస్టాండ్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్లిన ముష్క మహేష్ ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో కాపు కాసి, వారి ఇంటి ముందుకు రాగానే మూకుమ్మడిగా దాడి చేశారు. నడిరోడ్డుపై కత్తితో నరికి, సిమెంట్ ఇటుకతో మోదీ అత్యంత కిరాతకంగా హత్య చేశారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులు హత్యకు పాల్పడ్డ ఇందారం గ్రామానికి చెందిన పెద్దపల్లి కనకయ్య, సాయి, పద్మ, శృతి, స్వేతలను అరెస్ట్ చేసినట్లు ఏసిపి తెలిపారు. అదే విధంగా నిందితులు ఉపయోగించిన కత్తిని, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, నిందితులను కోర్టులో రిమాండ్ చేయ నున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్సెపెక్టర్ రాజు, జైపూర్ ఎస్సై పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ తుది రాత పరీక్షకు
## పకడ్బందీగా ఏర్పాట్లు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు.



కానిస్టేబుల్ తుది రాత పరీక్షకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసి, పరీక్షకు సజావుగా నిర్వహించే విధంగా, తుది రాత పరీక్షలో ఏ ఒక్క చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేసే విధంగా అధికారులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కానిస్టేబుల్ తుది రాత పరీక్షకు 12 పరీక్షా కేంద్రాలలో 4824 మంది అభ్యర్థులు పూర్వం నిర్వహించిన ప్రిలిమినరీ రాత పరీక్ష, శారీరక దేహదారుడ పరీక్షలను పూర్తి చేసి తుది రాత పరీక్షలో హాజరుకానున్నారని తెలియజేశారు. అన్ని పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు తెలియజేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 8.45గంటలకు రావాలని, పరీక్షా కేంద్రంలోని అనుమతిస్తారని సూచించారు. ఉదయం 10 తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి అభ్యర్థులకు పాడ్, పెన్సిల్, పెన్‌లను మాత్రమే అనుమతిస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, సి సమైజాన్‌రావు, బి రాములునాయక్, పరీక్ష రీజనల్ కో ఆర్డినేటర్లు జగ్రామ్ అంతర్వేది, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## సమాజ హితం, భగీరధుడి యత్నం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తలపెట్టిన పని పూర్తి చేసే ప్రయత్నంలో భగీరధుడిని ఆదర్శంగా చూపుతామని అన్నారు. పురాణాలలో సూర్యవంశపు రాజైన సగరుడు తలపెట్టిన అశ్వమేధ యాగంలో వదిలిన గుర్రాన్ని పాతాళంలోని కపిల మహర్షి ఆశ్రమంలో బంధించినప్పుడు సగరుని కుమారులైన 60మంది అశ్వాన్ని తీసుకురావడానికి వెళ్లి మహర్షి ఆగ్రహంతో బూడిదగా మారుతారని, అప్పుడు సగరుని ముని మనవడు అయిన భగీరథుడు బూడిదగా మారిన వారికి విముక్తి కలిగించడానికి ప్రయత్నం ప్రారంభించి తపస్సు చేసి బ్రహ్మను మెప్పించి గంగను భూమిపైకి తీసుకువస్తే ముక్తి లభిస్తుందని చెప్పగా హిమాలయాల్లో తపస్సు చేసి గంగను తనతో భూమి పైకి రావాలని ఒప్పించగా, తన దూకుడు శక్తిని భూమి తట్టుకోవడం కష్టమని, జడలు కట్టిన జుట్టు , గరలకంటుడైన శివుడికి మాత్రమే దానికి నిలబడే శక్తి ఉందని, శివుని అనుగ్రహం పొందమని తెలుపగా తపస్సు చేసి శివ అనుగ్రహంతో గంగను భూమిపైకి తీసుకువచ్చి సగరుని పుత్రులకు విముక్తి కలిగించాడని, ఇలా ఎన్నో అడ్డంకులు ఎదురైనా తలపెట్టిన పనిని పూర్తి చేయడానికి భగీరథుని ఆదర్శంగా చూపుతారని తెలిపారు. భగీరథుడిని స్పూర్తిగా తీసుకొని మొదలుపెట్టిన పనిని ఎన్ని అడ్డంకులు వచ్చిన పూర్తి చేసేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనెకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

ప్రభాత వార్త తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యాక్రమాన్ని సర్పంచ్ వడ్లూరి శంకర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, నాలుగు రోజులపాటు కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రయాంక ,ఎంపిటీసి కొంరయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సిబ్బంది, కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**- హాజరుకాని కొన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు**

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ప్రతీమూడు నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌళిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం గురువారం రోజున మండల కేంద్రంలో మండల పరిషత్‌లో ఎంపిపి అబ్దుల్ మోహిద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామపంచాయతీల ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్, మిషన్ భగీరథ, విద్య, ఉపాధిహామీ హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలగు అంశాలపై సంబంధిత అధికారులు చదివి వినిపించారు. కాగా ఈ గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సర్వసభ్య సమావేశం దృష్టికి ఏ ఒక్కరకు తీసుకురాలేదు. మండలంలో మండల కేంద్రంలో చిన్నారులు, పెద్దలు ఎంతోమంది కోతులు, కుక్కల వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కూడా ఎవరూ ప్రస్తావించలేకపోయారు. మస్కాపూర్ ఎంపిటిసి మాట్లాడుతూ మస్కాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. పాత తర్లపాడ్ గ్రామంలో మిషన్ భగీరథ అధికారుల పనితీరునపై ఎంపిపి ప్రశ్నించారు. పారిశుద్యంపై ఎవరు సరిగా స్పందించకపోవడం గమనార్హం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, వాటిని పరిష్కరించేలా సమావేశాలు ఉండాలి కానీ ఇలా నామమాత్రంగా సామవేశాలు నిర్వహించడం ఎందుకని ప్రజలు మండిపడుతున్నారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశం వచ్చామా వెళ్లామా అన్నట్లుగా నిర్వహించడం జరిగిందని ప్రజలు అంటున్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ రాజమోహన్, వైస్ ఎంపిపి వాల్సింగ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయంలో మహేశ్వర్‌రెడ్డి పూజలు

**- వేద పండితుల మధ్య లక్ష్మివెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా న్యూవెల్మల్ గ్రామంలోని శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మహేశ్వర్‌రెడ్డికి ఆలయ పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. తద్వారా వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని వేధ పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంకం గంగామణి, ఉప సర్పంచ్ గడ్డం స్వామి, స్థానిక ఎంపిటిసి అంకుల నాగయ్య, గ్రామ కార్యదర్శి భూపాల్ రెడ్డి, బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, టీఆర్ఎస్ నాయకులు అంకం శ్రీనివాస్, బండారి నర్సయ్య, కిరణ్‌రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, సీనియర్ నాయకులు సరికెల గంగన్న, రాచకొండ వినోద్ కుమార్, మార గంగారెడ్డి, ముత్యంరెడ్డి, చందు, ఉదయ్ గౌడ్, రమేష్, సాయన్న పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరికలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలోకి చేరారు. ఈ సదర్భంగా బన్సపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బీజేపీలోకి చేరిన సందర్భంగా వారికి మహేశ్వర్‌రెడ్డి బీజేపీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే దిలావర్‌పూర్ మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు మేకల నరేష్, బన్సపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల సునీతతో పాటు మరికొంత మంది నాయకులు బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరితోపాటు తాంసి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు బద్దం రాములు, బద్దెం మురలీ, పూసల వికాస్, సుంచు భూమన్నలకు మహేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా కాషాయ కండువావేసి ఆహ్వానించారు. సారంగాపూర్ మండలంలోని బోరిగాంకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉప సర్పంచ్ సిద్ధాపూర్ శేఖర్, కురుమ సంఘం అధ్యక్షుడు దేవన్న, బీజేపీ నేత ఏలేటి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో దిలావర్‌పూర్ సర్పంచ్ వీరేష్‌కుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కోసమే కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం

*ముధోల్, ప్రభాతవార్త :*



ప్రజల సంరక్షణ కోసమే కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాసర మండలం ఓని గ్రామంలో కమ్యూనిటి కాంటాక్ట నిర్వహించారు. పోలీసు బలగాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎటువంటి అనుమతిలేని పత్రాలు 88 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా సంబంధించిన వాహనాల పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదాలు జరుగకుండా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇందులో బాసర ఎస్సై మహేష్, తానూర్ ఎస్సై విక్రమ్, లోకేశ్వరం ఎస్సై సాయికుమార్, ఏఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మేడే పోస్టర్లని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు బక్కన్న

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



కనీస వేతనాల పెంపుదలకై, సామాజిక భద్రతకై పనిగంటల తగ్గింపు కోసం పోరాడుదామని ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సారంగాపూర్ మండలం చించోలిలో గురువారం రోజున ఐఎఫ్‌టియు నాయకుల ఆధ్వర్యంలో 138వ మేడే పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.బక్కన్న, ఆర్.రామలక్ష్మణ్‌లు మాట్లాడుతూ కార్పోరేట్ యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులకు నమ్మేచేసే హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కార్మికుల పనిగంటలు పెంచి ఎక్కువ శ్రమదోపిడికి గురిచేస్తున్న యాజమాన్యాలు లాభాలు దండుకోవడానికి పాలకులు సహకరిస్తున్నారన్నారు. మేడే వారోత్సవాలను కార్మికులు ఘనంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయన్న, ప్రవీన్, శ్యామల, లింగం తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త



# అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



జిల్లాలో గత వారం రోజుల నుంచి అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా, మామిడి, వరి, నువ్వు, మొక్కజొన్న, జొన్నలు తదితర పంటలు పండించే రైతులకు నష్టం జరిగింది. ఈ విధంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కె.సర్దార్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సునారికారి రాజేష్‌లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారన్నారు. లక్షల రూపాయలు అప్పులుచేసి పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తే అకాలవర్షంతో నోటికి వచ్చిన పంటలు నేలపాలయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని, చెల్లించనియెడల రైతులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. ఈ సమావేశంలో సునారికారి రాజేష్, మండల నాయకులు కట్ట గంగాధర్, గంధం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

*ముధోల్, ప్రభాతవార్త :*



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొరిడేకర్ అశ్విని మైసాజీ అన్నారు. ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో గురువారం రోజు ఉపాధిహామీ పనులను ఎంపీటీసీ ఆత్మస్వరూప్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ సంవత్సరం ఉపాధిహామీ ద్వారా కూలీలకు ఉపాధిపనులు కల్పిస్తున్నాయని తెలిపారు. కొత్తగా జాబ్‌కార్డు మంజూరైన లబ్ధిదారులు ఉపాధిపనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్గల్ సర్పంచ్ రామ్‌చందర్, ఏపీవో శిరీష, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎంపిడివో

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండలంలోని ముద్గల్ గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం రోజు ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమగ్ర కంటి పరీక్షలను చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఉచిత పరీక్షలతో పాటు అద్దాలనశ సైతం అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆయేషా, సర్పంచ్ రామ్‌చందర్, మండల పంచాయతీ అధికారి అమీర్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి సలావుద్దీన్, డీఈవో సాయినాథ్, ఆప్తమాలజిస్ట్ చెరుకు రాజ్యం, వైద్య, ఆరోగ్యశాఖసిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దిలావర్‌పూర్‌లో మండల కేంద్రంలో బస్‌పాస్‌మేళా

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో నిర్మల్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు గ్రామ సచివాలయంలో గురువారం రోజు బస్‌పాస్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరేష్ కుమార్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ సాయన్న 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లను గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అని, ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఎస్.రమేష్, గ్రామ సర్పంచ్ జంగం వీరేష్ కుమార్, కారోబార్ రాజు, సంతోష్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సివిల్ కోర్టును సందర్శించిన పొలిటికల్ సైన్స్ విద్యార్థులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ బి.ఏ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టును సందర్శించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం కళాశాల పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ తెలిపారు. కోర్టు వ్యవహారాలపై అవగాహన కళాశాలకు చెందిన ఆర్ట్స్ విద్యార్థులు ముందుగా పొలిటికల్ సైన్స్ ఆధ్యాపకురాలు కూనురాజుల సమ్మక్క ఆధ్వర్యంలో కళాశాల నుంచి బయలుదేరారు. ప్రిన్సిపాల్ ఎం.గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ పి.శ్రీలత ఈ క్షేత్ర పర్యటనను ప్రారంభించారు. బెల్లంపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్డులో గల జూనియర్ సివిల్ కోర్టుకు చేరుకున్నారు. అక్కడ కోర్టు ప్రాంగణాన్ని, కోర్టులోని విభాగాలను పరిశీలించారు. జూనియర్ సివిల్ జడ్జి హిమబిందుతో భేటి అయ్యారు. కోర్టు నిర్వహణ, చట్టాలు, తదితర విషయా గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు తిరిగి కళాశాలకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆర్ట్స్ విద్యార్థిని, విద్యార్థులు, పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి కూనురాజుల సమ్మక్క, లెక్చరర్లు కాంపల్లి రామరాజు, పైడాకుల రవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

హాజీపూర్, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా చేపట్టాలని తహసిల్దార్ జాడి రాజలింగం వరి ధాన్యం కొనుగోలు నిర్వహకులను సూచించారు. గురువారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని బుద్దిపల్లి, దొనబండ గ్రామాల్లో డీసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాననయం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ జాడి రాజలింగం పరిశీలించారు. దొనబండలో ధాన్యం రాసులు అధిక సంఖ్యలో ఉండటాన్ని గుర్తించి వెంటనే తేమ శాతం పరిశీలించి ధాన్యాన్ని తూకం వేయాలని నిర్వహకులకు సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లుకు తరలించాలని ఆదేశించారు. సెంటర్ నిర్వహకులు తమకు రైస్ మిల్లు కేటాయించలేదని తెలియజేయడంతో సంబంధిత ఉన్నత అధికారులతో చరవాణిలో మాట్లాడి రైస్ మిల్లులను కేటయించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్దంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన కొనుగోలు కేంద్రం సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.

# వేమనపల్లి మండలంలో కొనసాగుతున్న సీపీఐ ప్రజాపోరు యాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మొదటి పేజీ తరువాయి .....

వేమనపల్లి మండలం బుయ్యారం గ్రామంలో ప్రజా పోరు యాత్ర ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మామిడాల రాజేశం ప్రజాపోరు యాత్రకు నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో 10వ రోజు కొనసాగుతుంది. వీరితో పాటు ప్రజా పోరు యాత్ర దళసభ్యులు అందే పురుషోత్తం, బొంతల లక్ష్మీ నారాయణ, గుండ చంద్ర మాణిక్యం, బియ్యాల ఉపేందర్, అడెపు రాజమైళి, కొంకుల రాజేషన, దేవరబోయిన చిన్న శంకర్, వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ చేస్తున్న ప్రజా పోరు యాత్రను ప్రజలు ఆదరించాలని కోరారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి. కేంద్ర రాష్ట్ర ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలి నిరుత్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి అర్హులైన వారందరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలి పేదలకు డుబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు సాలిగామ సంతోష్, పార్టీ ప్రజాసంఘాల నాయకులు దేవరమోయిన బాపు, శీలం చంద్రయ్య, రత్నం రాజం, బండారి శంకర్, వినోద్, అందే మహేష్, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**-అధ్యాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహణ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ పి.శ్రీలత తెలిపారు. కళాశాలకు చెందిన కామర్స్ విద్యార్థులు ముందుగా ఆధ్యాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో కళాశాల నుంచి బయలుదేరి బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ రోడ్డులో గల ప్రధాన పోస్ట్ ఆఫీస్‌కు చేరుకున్నారు. అక్కడ పోస్ట్ ఆఫీస్ ప్రాంగణాన్ని, అందోలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ప్రధాన పోసస్ట మాస్టరు, సిబ్బందితో భేటి అయ్యారు.

## భీమా పై అవగాహన



బెల్లంపల్లి పట్టణంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్‌కి చేరుకున్న విద్యార్థులు ఆ కార్యాలయం అందజేస్తున్న పథకాల గురించి వివరంగా తెలుసుకున్నారు. అక్కడి సిబ్బంది పోస్టల్ భీమా అడ్వైసర్ పోస్టల్ అసిస్టెంట్స్ సిహెచ్ సంతోష్ విద్యార్థులకు భీమా పథకాల గురించి వివరించారు. కామర్స్ సబ్జెక్టులో భాగంగా భీమా గురించిన అంశాల గురించి విద్యార్థులు పలు ప్రశ్నలు అడిగి కావలసిన సమాధానలు రాబట్టుకున్నారు. పోస్టల్ భీమా, గ్రామీణ తపాలా జీవిత భీమా(ట్రిపుల్ బెనిఫిట్ భీమా) గురించి అవగాహన చేసుకున్నారు. దాదాపు 150సంవత్సరాల చరిత్ర కలిగిన భారత పోస్టల్ వ్యవస్థలో అత్యధిక బోనస్ రేటు 48శాతంగా ఉందని తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు తిరిగి కళాశాలకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగ అధిపతి మేడ తిరుపతి, అధ్యాపకులు డాక్టర్ కాంపెల్లి శంకర్, పైడాకుల రవి, సరిత, కే.రామ రాజు, ప్రధాన పోస్ట్ మాస్టర్ పి.సుధాకర్ గౌడ్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లు శుభ్రం చేస్తూ వీఓఏల నిరసన

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని ఐకేపీ వీఓఏ సమస్యలు పరిష్కరించాలని మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట నిరవదిక సమ్మె చేపట్టారు. గురువారం రోడ్డు శుభ్రం చేస్తూ నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఐకేపీ వీఓఏలనను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే ప్రతి నెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలో చెల్లించాలని కోరారు.

మంచిర్యాల వార్త

# కౌన్సిల్ సాధారణ సమావేశము

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయము నందు చైర్‌పర్సన్ జంగం కళ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశము గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో 08అంశాలతో కూడిన ఎజెండాను కమిషనర్ వెంకటనారాయణ కౌన్సిల్ సభ్యులందరికి వివరించగా సభ్యులందరూ ఏకగ్రీవముగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ విద్యాసాగర్ రెడ్డి, మేనేజర్ నాగరాజు, కౌన్సిలన సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ అందజేత

హాజీపూర్, ప్రభాతవార్త



హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్ణమామిడి గ్రామానికి చెందిన బొడ్డు సురేష్ మొబైల్ ఫోన్‌ను ఒక నెల రోజుల క్రితం పోగొట్టుకొగా సంబంధిత మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నెంబర్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ. సిఈఐఆర్.గౌట్.ఇన్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి అప్లోడ్ బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్‌లోకి వెళ్లి అతని మొబైల్స్‌లలో సిమ్ కార్డు వేసిన వారి వివరాలు తెలుసుకొని వివరాలు రామగుండం ఐటీ సెల్ వారికి తెలుపగా ఐటి సెల్ సిబ్బంది హాజీపూర్ ఎస్ఐ జే నరేష్ కుమార్‌కి తెలిపిన వివరాల ఆధారంగా మొబైల్ రికవరీ చేశారు. అట్టి సెల్‌ఫోన్‌ను గురువారం మంచిర్యాల రూరల్ సీఐ కార్యాలయంలో సిఐ టి.సంజీవ్ చేతుల మీదుగా బాధితునికి అప్పగించారు. ఈ సందర్భంగా మంచిర్యాల రూరల్ సిఐ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్‌ను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సిఈఐఆర్.గౌట్.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్‌లను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో హాజాపూర్ ఎస్ఐ జే.నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలకు రివ్యూ మీటింగ్

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పురపాలక సంఘంనందు గురువారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని అర్బన్‌లో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు అందరికి రివ్యూ మీటింగన తీసుకోవడం జరిగింది. అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మెనూ ప్రకారం కిషోర్ బాలికలు, గర్భిణిలకు అందవలసిన సేవల గురించి, ప్రీస్కూల్ కార్యక్రమాలు సమయానుసారంగా జరగాలని చేప్పడం జరిగింది. అన్ని సెంటర్స్‌లో ప్రతిరోజు వంట చేయాలని సూచించడం జరిగింది. అన్ని అంగన్వాడి కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూడాలని, అంగన్వాడి టీచర్స్‌కి మెడికల్ కిట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కు శ్వేత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సీడీపీఓ ఉమాదేవి, సూపర్వైజర్స్ జ్యోతి, సృజన, ప్రభావతి, దుర్గయ్య, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# నేడు ఎఫ్ఎం స్టేషన్ ప్రారంభం

**- సందర్శించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో గల తెలంగర్‌లో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆన్‌లైన్‌లో ప్రారంభించనున్న రేడియో కేంద్రాన్ని గురువారం కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు జరగబోయే ప్రారంభోత్సవానికి ఆదిలాబాద్ పార్లమెంటరీ సభ్యులు ఎంపీ సోయం బాపురావు రానున్నారు కావున కాగజ్‌నగర్ పట్టణ, జిల్లా నాయకులు, ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తు అశోక్, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయ,ఓబీసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మావర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, మౌనిక, పారెపల్లి రాణి, మాజీ కౌన్సిలర్ శ్రీరాంగౌడ్, రాజేందర్, మల్లేష్, కిష్టస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

*కెరమెరి ,ప్రభాతవార్త :*



కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో చోటు చేసుకుంది. మృతురాలి తల్లి కల్లుబాయి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుజాత (30)కు కెరమెరి మండలం జన్కపూర్ గ్రామానికి చెందిన బానోత్ సుభాష్ అను అతనితో గత ఆరేళ్ల క్రితం వివాహమైంది. వివాహమైన తర్వాత సుభాష్ సుజాతతో రోజులు మంచిగానే కాపురం చేశారు. ఈ క్రమంలో వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. గత కొద్ది ఏళ్లుగా సుభాష్ మద్యానికి బానిస అయ్యాడు. పని పాట లేకుండా ఇష్టం వచ్చినట్లు తాగి గొడవ చేసేవాడు. తరచుగా పుట్టింటి నుండి డబ్బులు తీసుకొని రమ్మని సుజాతను శారీరకంగా మానసికంగా వేధించారు. కొన్ని సార్లు డబ్బులు ఇచ్చిన సుభాష్ ప్రవర్తనలో మార్పు రాలేదు. బుధవారం మళ్లీ డబ్బులు తీసుకొని రమ్మని సుజాతను ఇష్టం ఇచ్చినట్లు శారీరకంగా వేధించాడు. మనస్థాపానికి గురైన సుజాత ఇంట్లో నిల్వ ఉంచిన పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితికి చేరుకుంది. దీంతో గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మృతురాలి తల్లి కల్లుబాయి, నా బిడ్డ మృతిచెంది అల్లుడే కారణమని అతనిని చట్టపరంగా శిక్షించాలని గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా ప్రకటించాలి

*సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :*

సిర్పూర్ (టి) మండలంలోని మండల సమైఖ్య కార్యాలయం ఎదుట ఐకెపి వీఓఏల నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకుంది. గురువారం రోజున వీఓఏలు మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పాండు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలలోని మహిళల అభ్యున్నతికి వారిని సంఘాలుగా ఏర్పాటు చేసిన ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వ పథకాలను మహిళలకు, ప్రజలకు చేరవేయుటలో భాగస్వామ్యం కలిగి పని చేయడం జరుగుతుంది. వీఓఏ గౌరవ వేతనంగా రూ. 3900 తీసుకుంటున్నారు. వారికి కనీస వేతనం 26 వేలు ,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాగపురి పాండు, మండల అధ్యక్షులు అంగాల సతీష్, ప్రధాన కార్యదర్శి బోర్కుటే జయంత్, బోర్కుట్ దామోదర్, జ్యోతి, దసురు, ప్రేమలత, స్వప్న, జమున, సునీత, మోహన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# నేడు బాలభారతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు బాలభారతి ఎడ్యుకేషన్ సొసైటి చైర్మన్ ఖాజా వసీ మొద్దీన్, సొసైటి సభ్యులు జి.నాగేశ్వర్‌రావు, వినోద్ తెలిపారు. ఈనెల 28న సాయంత్రం 5 గంటలకు పాఠశాలలో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి 1963-2023 ఏళ్ల కాలంలో చదివిన పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, ఎడ్యుకేషన్ సొసైటి మాజీ సభ్యులు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాల కోసం 8328429208, 9959271400 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో సొసైటి సభ్యులు ఈర్ల సునిల్ కుమార్, ఎస్‌కె అక్బర్, ఎంపిడి అఫ్రోజ్ అలి పాల్గొన్నారు.



# వేసవిలో తల్లితండ్రులు పిల్లల పట్ల బాధ్యతాయుతంగా మెలగాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

పాఠశాలలకు ప్రభుత్వం ఈనెల 25 నుంచి వేసవి సెలవులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే పిల్లలు ఇంటి వద్దనే ఉన్నప్పుడు తల్లితండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఖానాపూర్ ఎస్సై శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు ముగించుకుని ఇంటివద్ద సేదతీర్చుకునే సమయం రావడంతో పిల్లలపట్ల తల్లితండ్రులు బాధ్యతాయుతంగా మెలగాలని అన్నారు. తల్లితండ్రులు పిల్లలను ఎండలో తిరగకుండా చూసుకోవాలని అన్నారు. మైనర్‌లకు మోటారు సైకిల్ ఇచ్చి వారు ఏదైన ప్రమాదాలు జరిగితే పూర్తి బాధ్యత తల్లితండ్రులదే అని, కాబట్టి పిల్లలకు మోటారు సైకిల్‌ను ఇవ్వకూడదన్నారు. కొంత మందిపిల్లలు కలిసి చెరువులు, నదులు, కాలువల వద్ద స్నానాలు చేస్తారు. కావున వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఇంటి యజమానులు సెలవుల్లో కొద్ది రోజులపాటు వేరే ప్రాంతాలకు వెళ్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని అన్నారు. వీధిలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన మాకు సమాచారం అందించాలని అన్నారు. పిల్లలకు తరచుగా ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్స్ ఆడకుండా చూసుకోవాలని సైబర్ నేరాలకు గురికాకుండా చూసుకోవాలన్నారు.




# వీటిడీఏ కమిటీ ఎన్నిక

*కెరమెరి ,ప్రభాతవార్త :*



మండలంలోని సాకడ గ్రామ పంచాయతీ వీటిడీఏ కమిటిని గురువారం విటిడిఏ ఎన్నికల ప్రత్యేకాధికారి ఆర్.బలిరామ్ ఆధ్వర్యంలో సర్పంచన మడావి సుమిత్రాబాయి అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేసి వీటిడీఏ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కమిటి ఉపాధ్యక్షుడిగా కుర్సేంగా సోంజి, కార్యదర్శిగా పెందూర్ శ్రీనివాస్‌లను గ్రామ సభకు హాజరైన ప్రజల చేత చేతులెత్తే విధానం ద్వారా ఎన్నుకున్నారు. కమిటి సభ్యులుగా కుర్సేంగా భీంబాయి, కుర్సేంగ జనాబాయి, పెందూర్ ఆనంద్‌రావు, కనక శంకర్, పెందూర్ దంబిరావులను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ పెందోర్ ఆనంద్‌రావు, పంచాయతీ కార్యదర్శి గణేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు .

# వడగండ్ల వానతో నష్టపోయిన పంట నమోదు

*పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :*



పెంచికల్‌పేట్ మ ండలంలోని గత ఆదివారం కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంట లపై గురువారం రోజున ఏడీఏ రాజుల నాయుడు ఆధ్వర్యం లో ఎల్కపల్లి, పెంచి కల్‌పేట్,బోడపెల్లి, కొండ పల్లి,చేడ్వాయి గ్రామాల్లో ఏఈఓలు శ్రీవిద్య,గోషియా బేగం, లావణ్య, శ్రీధర్,అంజన్న, మారుతి, ఆయా గ్రామ పంచాయతీలలో నష్టపోయిన పంటలను పరిశీలించి నమోదు చేశారు. వారి వెంట మండల రైతు సమన్వయ కమిటి సభ్యులు చౌదరి తిరుపతి, ఆయా గ్రామాల నాయకులు పొట్టే మల్లయ్య, రఘునాథ్, బాపురావు, కమలాకర్, రైతులు నారాయణ, మల్లేష్, నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

# వాయిదా పడిన మండల సర్వసభ్య సమావేశం

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*

ఈనెల 28న నిర్వహించాల్సిన ఆసిఫాబాద్ మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపీడీఓ శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఈ సమావేశంను ఏప్రిల్ 3న జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల అధికారులు గౌరవ సభ్యులు ఈవిషయాన్ని గమనించాలన్నారు.

# అదృశ్యమైన వ్యక్తి ధర్మసాగర్ చెరువులో మృతదేహం లభ్యం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణం బంగల్‌పేట్‌కు చెందిన తోట రవికుమార్(36) అనే వ్యక్తి ఇంటి నుంచి పనికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. గురువారం రోజున ధర్మసాగర్ చెరువులో శవమై తేలాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మసాగర్ చెరువులో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులోపడి మృతిచెందాడని తెలిపారు. ఈ సందర్భంగా మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ఎమ్మెల్యే విఫలం

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి**



బేల, ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తి స్థాయిలో విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి అన్నారు. గురువారం బేల మండలంలోని దహేగాం గ్రామంలో ఆమె పర్యటించారు. ఈసందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం చేపట్టి ఏండ్లు గడుస్తున్న స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల వినియోగంలో లేదన్నారు. గ్రామంలో నూతనంగా రోడ్డు వేసి , డ్రైనేజీ నిర్మాణం చేపట్టక పోవడం వల్ల నీరు ఇండ్లలోకి చేరుతుందని, సంబంధిత శాఖ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీలో లబ్దిదారులు తమ సొంత డబ్బులతో గొర్రెలు తీసుకున్నారని, కానీ ఇప్పటి వరకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదని, వెంటనే లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట మండల అధ్యక్షుడు దత్తా నిక్కాం, మురళీధర్ టాక్రే, గణేష్ బోంగిర్ వార్, విజయ్ వాంఖడే, విఠల్, శివకుమార్, ప్రమోద్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కాంత, భాగ్యలక్ష్మీ, రాము, సతీష్‌రెడ్డి, శివకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

# టీఏజీఎస్ 3వ మహాసభలను విజయవంతం చేయండి



ఇంద్రవెల్లి,ప్రభాతవార్త: భద్రాచలంలో మే 5,6 తేదీలలో నిర్వహించనున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు పిలుపునిచ్చారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి మహాసభలు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈమహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి ఆదివాసులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ స్వయం పాల హక్కులకై పోరాటం నినాదంతో టీఏజీఎస్ ఏర్పడిందన్నారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పెందూర్ కృష్ణ, కమిటీ సభ్యులు చాహకటి విశాల్, ఉయిక శేఖర్ పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి వెంటనే జాతికి బహిరంగ క్షేమాపణలు చెప్పాలి

**- దళిత సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో నిరసన**
**-మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొంకంటి సుభాష్**



ఉట్నూర్, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల ఆరాధ్యుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని బుధవారం ఆదిలాబాద్‌కి వచ్చి వేల ప్రజల సాక్షిగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించకుండా తనను తాను సన్మానించుకొని అంబేద్కర్ విగ్రహానికి కనీసం పిడికెడు పూలతో కూడా సన్మానించక పోవడం కుల దురహంకారానికి నిర్శమని మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొంకంటి సుభాష్ అన్నారు. ఆదిలాబాద్‌జిల్లాకు వచ్చి అంబేద్కర్‌ని అవమానించిన రేవంత్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షేమాపణలు చెప్పాలని గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. దళిత జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞానీల్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి బహిరంగ క్షేమపణలు చెప్పాలనిౖ లేని పక్షంలో బాబా సాహెబ్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారా డిపాజిట్ రాకుండా ఓడించేది కూడా అంబేద్కర్ వారసులమే అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు లక్ష్మిపతి జాడి, దూట మహేందర్, భూమన్న, కె. లక్ష్మణ్; దర్శనాల గంగారాజు, కేశవ్, కోలా సత్తన్న, బింగి రాజన్న, మాల సంఘం నాయకులు మన్నే రాజయ్య, పెరిమల్ల స్వామి దాస్ పాల్గొన్నారు.

# పాస్ కాకపోతే టైం ఫ్రేమ్ కిందకు వస్తారు

**- విద్యార్థులు అయోమయం వద్దు**

బేల, ప్రభాతవార్త: యూజీసీ నిబంధనలు కాకతీయ యూనివర్సిటీ ఆదేశాలు ప్రకారం 3+2 లోపు సెమిస్టర్ పాస్ కాకపోతే వారు టైం ఫ్రేమ్ కిందకు వస్తారని బేల కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్ రావు, పరీక్షల విభాగం ఇన్‌చార్జి గజానన్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాంటి విద్యార్థులు ప్రాసెస్సింగ్ ఫీజు రూ.2000, ఒక పేర్‌కి రూ.3వేలు చెల్లించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. నాన్ సెమిస్టర్ వాళ్ల ప్రాసెస్సింగ్ ఫీజు రూ.3వేలు, సబ్జెక్టుకి రూ.4వేలు అయితే రెండు నోటిఫికేషన్లు ఒకేసారి ఉండడంతో టైం ఫ్రేమ్ నిబంధనలు సరిగా అర్థం కాక విద్యార్థులు అయోమయంలో ఉన్నారని తెలిపారు. అలా ఆందోళన చెందకుండా పూర్తి వివరాలకు తమ తమ కాలేజ్ ప్రిన్సిపాల్‌లను నేరుగా కలవొచ్చుని తెలిపారు. 2,4,6 సెమిస్టర్ ఫీజు తేదీ ఈనెల 28వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చుని తెలిపారు.

# అభివృద్ధి కోసం మాట్లాడితే అక్రమ కేసులు



బోథ్, ప్రభాతవార్త: మండలంలోని అగ్ని ప్రమాదాలకు గురైన బాధితులకు అండగా నిలిచి ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని శాంతియుతంగా ప్రజల మద్దతుతో రాస్తారోకో కార్యక్రమం చేస్తే ఆందోళనలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేయడం సరైంది కాదని, కేసులకు భయపడేది లేదని బోథ్ బచావో కమిటీ అధ్యక్షులు పసుల చంటి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అభివృద్ధి, హక్కుల కోసం మాట్లాడితే పోలీసులు అక్రమ కేసులు బనాయించడం రాజకీయ ఆధీనంలోకి పోలీసులను తీసుకున్నట్లే అనిపిస్తుందన్నారు. బోథ్ మండల అభివృద్ధికి తాము ఎల్లవేళలా నిరంతరం కృషి చేస్తామని, చేపట్టబోయే ఆందోళ కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని మండల ప్రజాప్రతినిధులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జక్కుల వార్ వెంకటేష్; సల్ల రవి, ఈర్షద్, రహీముద్దీన్, పోశెట్టి పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

**మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్**

## ఆర్థిక సహాయం అందజేసిన బలరాం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని గుర్రాలతండా గ్రామానికి చెందిన కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా బలరాం మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా జీవనం కొనసాగిస్తున్న మనోజ్ రాధికల బాగోగులను చూస్తున్న వారి చిన్న తండ్రి దేవుడితో సమానమన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మధ్యనే రాధికకు పెళ్లి నిశ్చయమైందని తెలుసుకున్న బలరాం జాదవ్ తన వంతు సహాయంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరింతో గ్రామ సర్పంచ్ బీజేవైఎం మండల అధ్యక్షుడు సోలంకి సాయికిరణ్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ప్రాంతాల యువతులు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని హెల్ప్ వీల్ ఫౌండేషన్ సభ్యులు సంతోష్ భాస్కర్, బాబా, ప్రశాంత్; బుద్దివన్, గణేష్, అతిష్‌కుమార్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి మండలంలోని పాటగూడ గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గ్రామ పటేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తమలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు హెల్ప్ వీల్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి పంచాయతీ పరిధిలో ఉచిత కుట్టు మిషన్, బ్యూటీ పార్లర్ శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పటేల్ కుమ్ర రాజు, హెల్ప్ వీల్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర సదస్సులో జిల్లా వాసులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




కేజీబీవీ, యూఆర్‌ఎస్ ఉపాధ్యాయులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించే నిమిత్తమై టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సదస్సుకు ఆదిలాబాద్‌జిల్లా నుంచి 26 మంది తరలివెళ్లారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సుకు జిల్లా ఉపాధ్యక్షులు ఎ. సురేఖ ఆధ్వర్యంలో మహిళా బృందం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూ వస్తున్న సమాన పనికి సమానం వేతనం కల్పించాలన్నారు. మినిమం బేసిక్ పే సాధించే వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. ఈకార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అనురాధ, ఎస్ఓలు ప్రశాంత్‌రెడ్డి, ప్రియాంక, కేజీబీవీ యూఆర్‌ఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఉచిత నృత్య శిక్షణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిభిరాన్ని నిర్మల్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెన్నెల డ్యాన్స్ అకాడమి డైరెక్టర్, డ్యాన్స్ మాస్టర్ ధన్‌రాజ్ తెలిపారు. గురువారం రోజు నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ వేసవి శిక్షణ శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. నిర్మల్ జిల్లాలో కవులు, కళాకారులకు కొదవలేదన్నారు. మాస్టర్ ధన్‌రాజ్ ఆధ్వర్యంలో ఉచితంగా నృత్య శిక్షణ అందించడం చాలా అభినంద నీయమన్నారు. ఈ శిక్షణ శిభిరంలో నృత్యంతో పాటు డ్రాయింగ్, పేయింటింగ్, తెలుగు, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ కూడా నేర్పించడం జరుగుతుందన్నారు. వెన్నెల డ్యాన్స్ అకాడమి స్థాపించి 15 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ శిక్షణ శిభిరాలను ఆదర్శనగర్‌లోని శ్రీ చైతన్య టెక్నో హైస్కూల్‌లో ఏర్పాటుచేయడం జరిగిందని, కావున వేసవి సెలవులను చిన్నారులు సద్వినియోగం చేసుకుని తమలో ఉన్న ప్రతిభను చాటుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవి, కంటివైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, మండలి సంఘం అధ్యక్షులు గంధం సుధాకర్, డ్యాన్స్ మాస్టర్లు బన్నీ, నిహారిక, జానపద గాయని సాయికృప, నిర్మల్ జిల్లా కళాకారులు పాల్గన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9951993450ని సంప్రదించాలన్నారు.

# మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**- నల్ల వెంకట్‌రాంరెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు యాసంగి ధాన్యాన్ని(మొక్కజొన్న) మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు నల్ల వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే కొనుగోలు పూర్తి అవుతుందని చెప్పారు. రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ అవుతాయని అన్నారు. మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, సీఎం కేసీఆర్‌కు విన్నవించగా ఆయన ఈమేరకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# సమ్మర్ క్యాంపులతో విద్యార్థులు శారీరక, మానసిక అభివృద్ధి సాధించాలి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

సమ్మర్ క్యాంపులతో విద్యార్థులు శారీరక, మానసిక అభివృద్ధిని సాధించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులకు సంబంధించి కొండాపూర్‌లోని సేయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఎంపిక చేయబడిన వాలంటీర్‌లకు గురువారం ఒకరోజు



శిక్షణ శిభిరాల కోసం గ్రామపంచాయతీల పరిధిలో 107 శిభిరాలు మున్సిపల్ పరిధిలో 16 శిభిరాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. మే 1వ తేది నుంచి 31వ తేది వరకు నిర్వహించబడతాయని అన్నారు. ఇందులో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి, జడ్పి సిఈవో సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

# ఐకేపీ వీవోఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :

ఐకేపీ వీవోఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని జడ్పిటిసి సభ్యులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఐకేపీ వీవోల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మెకు గురువారం రోజు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. వీవోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇందులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.



## ఏఎంసి చైర్మెన్‌ను సన్మానించిన సర్పంచ్

ముధోల్, ప్రభాతవార్త :

భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్‌గా ఇటీవలే రాజేష్‌బాబు డైరెక్టర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం ముధోల్ మండలంలోని చింతకుంట గ్రామ సర్పంచ్ రాజేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఏఎంసి చైర్మెన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక శ్రీమంతలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల అర్బన్ సుభాష్ నగర్ సెక్టార్‌లో 25వ అంగన్వాడి కేంద్రాలు సెంటర్ పరిధిలోని గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లల వార్షికోత్సవం గురువారం నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ హజరయ్యారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంతో పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవతంగా పుట్టడం జరుగుతుందని అన్నారు. బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గర్బవతులు పోషకాహారంతో కూడిన పదార్ధలు, పండ్లు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని అన్నారు. పుట్టిన పిల్లలకు తల్లి ముర్రు పాలు పట్టించాలని అన్నారు. పిల్లలకు మంచి పోషకాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో



సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో అలేఖ్య, సూపర్‌వైజర్ దివ్వ, అంగన్వడి టీచర్ కల్లూరి చందన, మమత, మంజుల, సునీత, నాగలక్ష్మి, సురేఖ, జ్యోతి, బాగ్య, అన్నపూర్ణ, మహేశ్వరి, వనజ, జ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో రైతు నోటికాడి ముద్ద లాగేసిట్టు అయ్యింది. ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతుకు పుట్టెడు శోకం మిగిలింది. ఆదిలాబాద్ జిల్లాలో పెద్ద మొత్తంలో రైతులే ఉన్నారు. ఆరైతులు పండించే పంటనే ఇలా నేలపాలు కావడం చాలా బాధాకరమని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని వారికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామ పంచాయతీలోని వాగ్ధారి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎంపీడీఓ అబ్దుల్ సమద్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పని ప్రదేశంలో వసతులు కల్పించాలన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ హాజరు పట్టిక పరిశీలన

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని గొండ్‌గూడ గ్రామ పంచాయతీలోని ఇంకారి గూడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మండల అధ్యక్షుడు పంద్రా జైవంతురావు గురువారం స్థానిక క్షేత్ర స్థాయి అధికారితో కలిసి పరిశీలించారు. పని ప్రదేశంలో హాజరు పట్టికను తనిఖీ చేసి హాజరు కానీ వాళ్లని రిజిస్టర్‌లో నమోదు చేసి స్థానిక రికార్డులను పరిశీలించారు. వసతుల గురించి ఆరా తీసి పనులకు హాజరైన కూలీలను వేసవి కాలం ఉన్నందున పనులకు వెంటనే వచ్చి పూర్తి చేసి వెళ్లాలని, మీకు కల్పించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు.

## వీఓఏల సమ్మె నోటీసు అందజేత

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇందిరమ్మ మండల సమాఖ్య కార్యాలయంలో వీఓఏల నిరసన సమ్మె నోటీసును గురువారం ఇన్‌ఛార్జి ఏపీఎం తుమ్మల శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఎంఆర్‌ఓ రాఘవేంద్రరావు, ఎస్సై పెర్సిస్‌కి సమ్మె నోటీసును ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలకొక్కుల రామన్న, కార్యదర్శి సంజీవ్, ఆశన్న, మోహన్, సంతోష్, ప్రభాకర్, సురేష్, మహేష్, సునంద, నివర్త పాల్గొన్నారు.

## ఘనంగా మార్గదర్శిలో గ్రాడ్యుయేషన్ డే

కోనరావుపేట, ప్రభాతవార్త

కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సత్కరించి, మెమొంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమం తిలకించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి, ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిక్షాటన చేస్తూ ఐకేపీ వీవోఏల నిరసన

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా ఐకేపీ వీవోఏలు గత కొన్ని రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే. గురువారం రోజు ఐకేపీ వీవోలు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారంలో వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారని, ఇందులో మహిళా సంఘాల గ్రూపులు కూడా తమకు మద్దతు తెలిపేలా కృషి చేయాలన్నారు. ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఉద్యోగభద్రత కల్పించా లని, కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని, ప్రమాద భీమా 20 లక్షలు చెల్లించా లని, ఆరోగ్యభీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతీనెల వేతనాలు వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాల న్నారు. అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషణ్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు సునీత, లక్ష్మి, మమత, రజిని, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్పీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత స్థానంలో నూతనంగా ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్‌ని గురువారం జిల్లా కోర్టులో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి జిల్లాకు ఆహ్వానించారు. ఈసందర్భంగా జిల్లా స్థితిగతులపై, న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులపై జిల్లా ప్రధాన న్యాయమూర్తితో చర్చించారు. అదేవిధంగా నూతనంగా ఎస్సీ, ఎస్టీ కోర్టుకు న్యాయమూర్తిగా వచ్చిన పి శివరాం ప్రసాద్‌ని వారి కోర్టులో మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి కలిశారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ వి ఉమేందర్, కోర్టు లైసెస్ అధికారి ఎం. గంగాసింగ్ పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పథకానికి ఎంపికైన తెలంగాణ ఆదర్శ పాఠశాల

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త



: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పీఎం శ్రీ పథకానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంపిక జాబితాలో మోడల్ స్కూల్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ పథకంలో భాగంగా పాఠశాలలకుపలు సౌకర్యాలు కల్పిస్తారన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం ప్రత్యేక బోధనా పద్దతులు అవలంభించి ప్రయోగ అధారిత అభ్యసనం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందిస్తారనీ, విద్యార్థులందరికి నాణ్యమైన మరియు వినూతన్నమైన అధునాతన అభ్యాసం అందించబడుతుందని, పాఠశాలకు ప్రత్యేక వార్షిక పాఠశాల గ్రాంట్లు అందించబడతాయని, విద్యార్థినులకు తగిన మౌళిక సదుపాయాలు కల్పిస్తారని, విద్యార్థులకు స్మార్ట్ క్లాస్‌రూంలు, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేయడంతో పాటు పలు సౌర్యాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంపిక జితాబితాలో పాఠశాలకుచ ఓటు దక్కడంపై ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ ప్రేమ్‌కుమార్, కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## -అభివృద్ధి పనులను వంద శాతం పూర్తి చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహుల్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



జిల్లాలోని మండలాలలో నిర్ధేశించిన అభివృద్ధి పనులను 100శాతం పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి బి.శేషాద్రి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్‌తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి పనుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలోని గ్రామ పంచాయతీలలో నిర్ధేశించిన అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో సాధించాలని, గ్రామ స్థాయి నుండి జరిగే విప్లవాత్మకమైన అభివృద్ధి పనులను గుర్తించి జిల్లాకు అపార్డు వచ్చే స్థాయిలో పనులు చేపట్టాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఏ.పి.ఓ.లు, డి.ఎల్.పి.ఓ.లు, సంబంధిత అధికారలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

-డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రైతులు ప్రభుత్వ మని డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని పీఏసీఎస్ బ్యాంకును ఆయన గురువారం సందర్శించారు. పీఏసీఎస్ చైర్మన్ మారుతి పటేల్ డోంగ్రేతో పాటు బ్యాంక్ డైరెక్టర్లు, మండల రైతులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్ డోంగ్రే ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చాలు అందించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 60వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు. ఇన్సూరెన్స్ డబ్బులు రానీ రైతులకు చెందిన ఖాతాల నెంబర్లు జాతీయ ఇన్సూరెన్స్‌కు పంపడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ మెస్రం కోసేరావ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అబ్దుల్ అంజద్, బీఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ షేక్ సుఫియాన్, నాయకులు కదం మహేశ్, కేంద్రే శ్యామ్, పీఏసీఎస్ సీఈఓ ధరంసింగ్, అధికారులు తుమ్మల సునీల్‌కుమార్, లక్ష్మణ్, సురేష్, రైతులు నిధ్యాన్సింగన, నత్తుసింగ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు పాల్‌టెక్నిక్ కోచింగ్‌ని సద్వినియోగం చేసుకోవాలి

... జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :



విద్యార్థులు పాల్‌టెక్నిక్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ అన్నారు. గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని డీఆర్‌సి కార్యాలయంలో నిర్వహిస్తున్న పాల్‌టెక్నిక్ ఉచిత కోచింగ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు విషయాలకు సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న పాల్‌టెక్నిక్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాల్‌టెక్నిక్ పూర్తి చేసుకున్న తర్వాత నేరుగా ఈసెట్ ద్వారా రెండవ సంవత్సరంలో ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. అదే విధంగా అగ్రికల్చర్ డిప్లమా కూడా పూర్తి చేయవచ్చని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న వివిధ పాఠశాలల విద్యార్థులను ఉచిత పాల్‌టెక్నిక్ కోచింగ్ పై అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ కోచింగ్ పాల్‌టెక్నిక్ ఎంట్రాన్స్‌కే కాకుడా విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ మండల విద్యాశాఖ అధికారి ప్రోగ్రాం కో కన్వీనర్ గడ్డం బిక్షపతి, పరీక్షల సహాయ కమీషనర్ ఉదయ బాబు, ఉపాధ్యాయులు శాంతికుమార్ సాబీర్, మోహన్‌లు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్ లభ్యం

- పట్టణ డీఎస్పీ వి ఉమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని సంజయ్‌నగర్‌కు చెందిన ఎస్కే యూసుఫ్ ఈనెల 7వ తేదీ మొబైల్ ఫోన్ ఆదిలాబాద్ పట్టణంలో పోగొట్టుకున్నాడు. అదేవిధంగా తాను 26వ తేదీన రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో నూతనంగా కేంద్ర టెలికాం, పోలీసు ద్వారా సంయుక్తంగా ఏర్పాటు చేయబడిన సీఈఐఆర్ నూతన వెబ్‌సైట్‌లో అప్లికేషన్ ఉంచడం వల్ల 27వ తేదీన లభించిన వ్యక్తి వద్ద నుంచి ఫోను తిరిగి స్వాధీనం చేసుకొని బాధితుడికి గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఉమేందర్, రెండవ పట్టణ సీఐ కె పురుషోత్తం చేతుల మీదుగా బాధితునికి తిరిగి అప్పగించడం జరిగిందని సీఐ తెలిపారు. బాధితుడు తన ఫోన్ తిరిగి స్వాధీనం చేసుకున్న సందర్భంలో పోలీసులకు అత్యంత కృతజ్ఞతలు తెలియజేశారు. కంప్లైంట్ ఇచ్చిన 24 గంటల్లోనే తన ఫోను తిరిగి తనకు చేరిందని సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు ప్రారంభించిన వారంలో 5 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో రెండవ పట్టణ సీసీటీఎస్ఎస్ రైటర్ శరత్ పాల్గొన్నారు.

## 29న ఠాగూర్ స్టేడియంలో ఆత్మీయ సమ్మేళనం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

పురపరిధిలో ఠాగూర్ స్టేడియంలో 29వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్ల గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకర్గ స్థాయిలో ఇప్పటి వరకు 4 ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతంగా నిర్వహించారని, ఈ నెల 29 శనివారం రోజున రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో ప్రతి వార్డులో ఉన్న బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, వేలాదిగా తరలిరావాలని దాదాపు 10వేల మందికి సంబంధించిన భోజన ఏర్పాట్లు కూడా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, గోపు రాజం, బైరిమల్ల మొగిలయ్య, ఆసాల రాజన్న కౌన్సిలర్లు, యువ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.